# ప్రజాశక్తి

బుధవారం 15 నవంబర్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు


# నేడు చలో విజయవాడ

- ప్రజారక్షణ భేరి సభకు భారీగా తరలివెళ్లనున్న జనం, సిపిఎం శ్రేణులు
- అసమానతలు లేని అభివృద్ధి నినాదం
- లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి



విజయవాడ నగరంలోని ఓ కూడలిలో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

అసమానతలు లేని అభివృద్ధి నినాదంతో బుధవారం విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగే ప్రజారక్షణ భేరి సభకు ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి సిపిఎం శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లనున్నాయి. లౌకికతత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేస్తామని, సిపిఎం ప్రజా ప్రణాళికను బలపర్చాలని కోరుతూ ఈ సభను నిర్వహిస్తున్నారు. ఈ ప్రజా ప్రణాళికను ఎందుకు అమలు చేయకూడదో పాలక పార్టీని ప్రశ్నించండి.. తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ ప్రజా ప్రణాళికను ఎందుకు పెట్టకూడదో ప్రతిపక్షాన్ని నిలదీయండి.. మతోన్మాద, ధనస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సిపిఎంను బలపరచండి... తదితర నినాదాలతో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ర్యాలీగా సభా స్థలికి చేరుకోనున్నారు. విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డు నుంచి సభాస్థలి వరకు ర్యాలీ జరగనుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగడుతూ వివిధ అంశాలపై ప్రజలను చైతన్య వంతం చేస్తూ ప్రజారక్షణ భేరి యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర రాజకీయ ప్రచార జాతా ఈనెల 7, 8, 9 తేదీల్లో ఉమ్మడి జిల్లాలో కొనసాగింది. 9వ తేదీ రాత్రి ఉండవల్లిలో ముగిసింది. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన పాలకుల తీరును నిరసిస్తూ కర్నూలు జిల్లా ఆదోని నుంచి ప్రారంభం అయిన బస్సు యాత్ర మూడు రోజులపాటు జిల్లాలో జరిగింది. మరోవైపు ప్రజారక్షణ భేరి యాత్ర విజయవంతం కోసం గ్రామాలు,పట్టణాలు, మండల కేంద్రాల్లో గతనెల రోజుల్లో సిపిఎం శ్రేణులు వివిధ స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.

**ప్రజా ప్రణాళిక ఇలా...**

సిపిఎం రూపొందించిన ప్రజా ప్రణాళిక ప్రకారం విద్యుత్ ఛార్జీలను గణనీయంగా తగ్గించాలి. కరెంటు యూనిట్ రూపాయికే. పేదలకు 300 యూనిట్లు ఉచితంగా ఇవ్వాలి. స్మార్ట్‌మీటర్ల బిగింపు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలి. రూ.400లకే గ్యాస్, రూ.60కే లీటర్ పెట్రోలు, డీజిల్. ఇసుక ఉచితంగా ఇవ్వాలి. మనిషికి పదికేజీల ఉచిత బియ్యం, పప్పు నూనెల సరఫరా, నిత్యావసర ధరల తగ్గింపు. అందరికీ సంక్షేమం, పెన్షన్లు, రేషన్‌కార్డులు అన్నిరకాల పెన్షన్లు రూ.5000, పేద మహిళలకు ప్రత్యేక సాయం. రెండు సెంట్ల ఇల్లు,రూ.5 లక్షల ఆర్థికసాయం, నివాసిత

▶ 2లో




సభా వేదిక వద్ద ఏర్పాట్లు.. పరిశీలనలో పల్నాడు కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

# వరికపూడిశెల తొలి దశ పనులకు నేడు శ్రీకారం

## మాచర్లలో శంకుస్థాపనకు హాజరుకానున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

పల్నాడు, ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ, 'వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకం' కింద రూ. 340.26 కోట్లతో చేపట్టనున్న వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం మాచర్లలో శంకుస్థాపన చేయనున్నారు. ఇటీవల అటవీ, పర్యావరణతో పాటు అన్ని అనుమతులూ రావడంతో ఈ పనులు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మొదటి విడత వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపాళ్ల, సిరిగిరిపాడు. బొదిలవీడు, గంగలకుంట, కండ్లకుంట గ్రామాల పరిధిలో 24,900 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 20 వేల మంది జనాభాకు తాగునీరు అందుతుంది. రాష్ట్రంలో పూర్తిగా పైపులైన్ల ద్వారా నీరందించే తొలి ప్రాజెక్ట్ వరికెపూడిశెల అని అధికారులు తెలిపారు. 4 పంపుల ద్వారా 281 క్యూసెక్కుల నీటి సరఫరా చేస్తారు. 57 టీఎంసీల నీటిని ఎత్తిపోసి సాగు, తాగు అవసరాలకు సరఫరా చేస్తారు.

ఇప్పటికే అటవీ ప్రాంతంలో పంప్ హౌస్ నిర్మాణానికి నేషనల్ బోర్డ్ ఆఫ్ వైల్డ్ లైఫ్, అటవీ, పర్యావరణ విభాగాల నుండి కీలకమైన అనుమతులతో ఇక పనులకు శ్రీకారం చుట్టనున్నారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా నది జలాలను మళ్లించి వెనుకబడిన మెట్ట ప్రాంతాల ప్రజల కష్టాలు తీరనున్నాయి. ఈ ఏడాది మే 19న వన్యప్రాణి సంరక్షణ అనుమతులు రాగా నవంబరు 6న అటవీ అనుమతులు వచ్చాయి. ఈ అనుమతులతో అన్ని అడ్డంకులు తొలగి పనుల ప్రారంభానికి ప్రాజెక్టు సిద్ధమైంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 2018, 2019లో వైఎస్ జగన్ పాదయాత్రలో, ఎన్నికల ప్రచార సభల్లో ఇచ్చిన హామీల్లో వరికపూడిశెల కూడా ఒకటి. అయితే ఇంకా

▶ 2లో




చిన్నారులకు కేక్ తినిపిస్తున్న కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఇతర ప్రజాప్రతినిధులు

# బాలల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి-గుంటూరు

నవభారత నిర్మాతలైన బాలలకు సంతోషకరమైన, భద్రమైన బాల్యాన్ని, మంచి విద్యను, పౌష్టికాహారాన్ని అందించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు, జిల్లా స్థాయి బాలల దినోత్సవంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డితోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్ పాల్గొన్నారు. తొలుత జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేశారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా బాలల హక్కుల రక్షణపై రూపొందించిన ప్రచార

▶ 2లో

## విద్యుద్ఘాతంతో కౌలురైతు మృతి

ప్రజాశక్తి - తెనాలి

విద్యుద్ఘాతంతో కౌలురైతు మృతి చెందిన ఘటన మండలంలోని కఠెవరంలో మంగళవారం వెలుగు చూసింది. రూరల్ ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బుల్లెట్ గోపయ్య(52) సోమవారం పొలానికి వెళ్లి



గడ్డి కోస్తున్నాడు. అక్కడే పడి ఉన్న విద్యుత్ తీగను గమనించకపోవడంతో, అతను ఉపయోగిస్తున్న కొడవలి ఆ తీగకు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సాయంత్రం వరకూ గోపయ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వెళ్లి పరిశీలించగా విషయం వెలుగు చూసింది. ఘటనపై వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని మంగళవారం పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు.

# అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

అంతర్జాతీయ బాలల చలనచిత్రోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీవివేకానంద సెంట్రల్ స్కూల్ ఆవరణలోని ఎవిఎస్ ప్రాంగణంలో ఏపీ చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్రోత్సవాల్లో రిటైర్డ్ ప్రిన్సిపల్, సాహితీవేత్త రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివేక విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రవిపాటి వీరనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో రామరాజు మాట్లాడుతూ చిన్నారుల మేధస్సును పెంచేందుకు చలనచిత్రాలు దోహదపడతాయన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలవైపు విద్యార్థుల మేధస్సును మళ్లించే విధంగా చలనచిత్రాలు రూపొందాలని ఆకాంక్షించారు. వీరనారాయణరావు మాట్లాడుతూ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల ద్వారా దేశ విదేశాల్లోని సంస్కృ, సాంప్రదాయాలను కూడా విద్యార్థులు తెలుసుకునే వీలుంటుందన్నారు.



బాలల సినిమాలో ఓ దృశ్యం

కార్యక్రమంలో చిల్డ్రెన్ ఫిల్మ్ సొసైటీ ఉపాధ్యక్షులు లలితానంద ప్రసాద్, కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, నిర్వాహకులు ఎం.శ్రీకాంత్, మురళి పాల్గొన్నారు. చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శించిన తొలి చిత్రాన్ని విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు.

## వరికపూడిశెల తొలి దశ పనులకు నేడు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

అనేక హామీలు కార్యరూపం దాల్చలేదు.

పిడుగురాళ్ల మండలం కామేపల్లిలో రూ. 500 కోట్లతో 47.53 ఎకరాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణం నత్తనడక సాగుతోంది. పల్నాడులో వైద్య సదుపాయాలు మెరుగుపడలేదు. పేరేచర్ల-కొండమోడు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం ఇంకా ప్రారంభంకాలేదు. గోదావరి, పెన్నా అనుసంధానం పనుల్లో కదలిక లేదు. పల్నాడు వాటర్ గ్రిడ్‌కు పరిపాలన ఆమోదం తెలుపుతూ నిధులు కేటాయించినా ఇంత వరకు టెండర్లు కూడా పిలవలేదు. పల్నాడు ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో తాగు, సాగునీటి కష్టాలు నిత్యకృత్యమయ్యాయి. పలు గ్రామాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పనుల్లో కొన్నింటికైనా మోక్షం లభిస్తుందో లేదో వేచిచూడాల్సిందే.

## బాలల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, పౌష్టికాహారం, నిర్భంద ఉచిత విద్య అమలు తీరును సమీక్షంచటానికి ప్రతి సంవత్సరం అన్ని దేశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలలంటే ప్రత్యేక మక్కువ కలిగిన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా మన దేశంలో నవంబరు 14వ తేదీన బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని వివరించారు. క్రిస్టినా మాట్లాడుతూ బాలల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. చక్కని విద్యను, పౌష్టికాహారంను అందిస్తూ ప్రతి ఒక్కరి సర్వతోభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు, మూడవ తరగతి విద్యార్థిని తనిష్క 190 దేశాల జాతీయ జెండాల ఫొటోలు చూసి గుర్తుపట్టే ప్రదర్శన అహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా నుంచి బాలల పురస్కార అవార్డుకు ఎంపికైన మల్లాది సింధు రాజేశ్వరి, మల్లాది శివనందయసశ్విని, బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు, మహిళ సేవా కార్యకర్తలకు కలెక్టర్, ప్రజా ప్రతినిధులు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, నగర డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి చందోలు విజయకుమార్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారి ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ప్రమీల, జిల్లా ప్రొబిషన్ అధికారి బీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అచ్చంపేట సొసైటీలో సహకార దినోత్సవం

**ప్రజాశక్తి - అచ్చంపేట :** వైఎస్ జగన్ పాలనలో సహకార సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అఖిల భారత సొసైటీ సహకార దినోత్సవం సందర్భంగా స్థానిక సహకార సొసైటీ వద్ద జాతీయ జెండాను ఆయన మంగళవారం ఎగురవేశారు. అనంతరం సిబ్బందికి బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకార సంఘ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, వైసిపి పాలనలో వాటిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎకరానికి రూ.20 లక్షల వరకు రుణాలిచ్చే స్థాయికి సహకార సంఘాలు ఎదిగాయన్నారు. వీటితో పాటు సహకార సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, బ్యాంకులు, సూపర్ మార్కెట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. రైతులు, డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించేలా ప్రయత్నం చేస్తే సహకార సంఘాలు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతాయన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఆర్.రంగయ్య, సర్పంచ్ కె.వీరబాబు, నాయకులు సిహెచ్.చంద్రయ్య, టి.మర్రెడ్డి పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి - అమరావతి :** బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుభాని మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి విన్నరసి సిస్టర్ డియానా, షరీఫ్ పాల్గొన్నారు.

# నేడు చలో విజయవాడ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లోనే ఇళ్లకు పట్టాలు, కొత్తకాలనీలకు అన్ని సౌకర్యాలు, చెత్తపన్ను, డ్రెయినేజీ ఛార్జీలు రద్దు, ఇంటిపన్ను తగ్గింపు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు పరిరక్షణ, అమరావతిలోనే రాజధాని.

40 వేల టీచర్ పోస్టులకు మెగా డిఎస్‌సి, 2.50 లక్షల ప్రభుత్వ ఖాళీలు భర్తీ, నిరుద్యోగభతి నెలకు రూ.5000. ఒపిఎస్ పునరుద్ధరణ, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, పెన్షన్. భూమిలేని వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు రెండెకరాల భూమి, సేకరించిన భూముల్లో పరిశ్రమలు, లేదంటే రైతులకు వాపస్. అసలు పట్టాదారుకే అసైన్డ్ భూములపై హక్కులు, కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులు అమలు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద 200 రోజుల పని, రోజు వేతనం రూ.600. పట్టణ ఉపాధి గ్యారంటీ చట్టం, సమానపనికి సమాన వేతనం.

చిన్న పరిశ్రమలు, వ్యాపారులకు రక్షణ, మెగా మాల్స్‌పై ఆంక్షలు, రాష్ట్రంలో ఐటి, ఫార్మా, టెక్స్‌టైల్, జూట్, పేపర్, అగ్రి, సినీరంగం, పరిశ్రమల అభివద్ధి. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు. సమగ్ర సంక్షేమ చట్టం, కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్. ప్రభుత్వ ఉద్యోగులుగా స్కీం వర్కర్లు.

అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం, విద్యార్థులకు పూర్తి ఫీజురీయింబర్స్‌మెంట్, కిడ్నీ పేషెంట్లకు మందులు, పెన్షన్, సుజాతారావు కమిటీ సిఫార్సులు అమలు. రైతులకు గిట్టుబాటు ధర. ప్రతి ఎకరాకు సాగునీరు, మోటార్లకు ఉచిత విద్యుత్, ప్రతి కౌలు రైతుకూ గుర్తింపు కార్డు, రుణం గ్యారంటీ, స్వామినాథన్, జయతీఘోష్, రాధాకష్ణ కమిషన్ సిఫార్సుల అమలు. 2024 నుండే చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు, మహిళల రక్షణ, అభివద్ధికి కమిషన్. మద్యపానంపై నియంత్రణ, డ్రగ్స్ నిర్మూలన. పోలవరం నిర్వాసితులకు పునరావాసం, అటవీ సంరక్షణ చట్టసవరణ రద్దు. పోడు భూములకు పట్టాలు, ప్రత్యేక డిఎస్‌సి, ఏజెన్సీలో నాన్ షెడ్యూలు గిరిజన గ్రామాలు జిఒ 3 అమలు.

సామాజిక న్యాయం ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు, కులగణన, వివక్షపై కఠినచర్యలు, సబ్‌ప్లాను అమలు, దళితులకు రక్షణ, జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సుల అమలు, డప్పు, చర్మకారులందరికీ పెన్షన్లు. వెనుకబడిన ప్రాంతాలకు రూ.లక్ష కోట్లతో ప్యాకేజీ, నిర్ణీత కాలపరిమితిలో వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులు పూర్తి. నిర్వాసితుల పునరావాసానికి ప్రాధాన్యత. 2013 భూసేకరణ చట్టం పకడ్బందీగా అమలు. పరిశుభ్రమైన వాతావరణం, సముద్రతీర సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ. కాలుష్యరహిత రాష్ట్రాన్ని మార్చాలి. మైనార్టీల హక్కుల పరిరక్షణ, రిజర్వేషన్లు, మత సామరస్యం, సచార్, రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల అమలు. వృత్తులకు రక్షణ, ఆధునిక పరికరాల సరఫరా. బిసిలకు సబ్‌ప్లాన్, ప్రత్యేక నిధులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి కార్పొరేషన్లకు నిధులు, స్వయం ఉపాధికి రుణాలు, సబ్సిడీలు. వికలాంగుల చట్టానికి రూల్స్ నోటిఫై. ఇతర పెన్షన్లతో సంబంధం లేకుండా నెలావారీ భృతి రూ.6000.

ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ, జనరల్ బోగీల పెంపు, ఆర్‌టిసి బస్సుల్లో విద్యార్థులు, మహిళలు, వికలాంగులకు ఉచిత ప్రయాణం కల్పించాలి. స్థానిక సంస్థలకు నిధులు, విధులు, స్థానిక సంస్థల పరిధిలోకి సచివాలయాలు. గ్రామీణాభివద్ధికి నిధులు అధికంగా ఇవ్వాలి. ప్రభుత్వ రంగం బలోపేతం, సహకార వ్యవస్థ పటిష్టం. డెయిరీ, చక్కెర మిల్లుల పునఃప్రారంభం చేయాలి. కర్నూలుకు హైకోర్టు, విజయవాడ, విశాఖకు బెంచీలు. సత్వరన్యాయం, యువ న్యాయవాదులకు ప్రోత్సాహం. అవినీతిపై ప్రజా యుద్ధం, పకడ్బందీగా చట్టాల అమలు, బడా కార్పొరేట్లపై పన్ను, బ్యాంకు బకాయిలు వసూళ్లకు చర్యలు తీసుకోవాలి. పిల్లలు, వద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఉచిత వద్ధాశ్రమాలు, శ్రామిక మహిళల పిల్లలకు ఉచిత డేకేర్ సెంటర్లు. జానపద, వద్ధ కళాకారులకు భతి, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ, రాజ్యాంగానికి లోబడి సుపరిపాలన, ఎన్నికల సంస్కరణలు, ఎన్నికల బాండ్లు రద్దు, కార్పొరేట్ నిధులకు చెక్, పౌరుల వ్యక్తిగత గోప్యానికి భద్రతకల్పించాలి. ప్రజాస్వామ్య, లౌకిక సంస్కృతి పరిరక్షణ, భారతీయ ఉత్తమ సంప్రదాయాలు, స్వాతంత్ర్యోద్యమ వారసత్వం కొనసాగింపునకు చర్యలు తీసుకోవాలి.



వడ్డేశ్వరంలో ప్రచారం

## ప్రజారక్షణ భేరి సభ జయప్రదం కోసం ప్రచారం

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్, పెదకూరపాడు**

విజయవాడలో బుధవారం నిర్వహించే సిపిఎం ప్రజారక్షణ భేరి బహిరంగ సభ జయప్రదం కోసం వడ్డేశ్వరంలో మంగళవారం ప్రచారం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడారు. నాయకులు జి.శ్రీనివాసరావు, కె.సాంబశివరావు, కె.స్వాతి, ఎం.శ్యామ్, వి.చిన్న, ఎస్కే కాసింబి, భ్రమరాంబ, గౌస్య, రూతు పాల్గొన్నారు. పెదకూరపాడులో ప్రచారం నిర్వహించగా నాయకులు జి.మల్లీశ్వరి మాట్లాడారు. డి.ఎస్.రావు, షరీఫు, వలి పాల్గొన్నారు.



పెదకూరపాడులో ప్రచారం

# గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



చిలకలూరిపేటలో మాట్లాడుతున్న చైర్మన్ రఫాని

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని శాఖ గ్రంథాలయం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. మేఖ్య అతిథులుగా మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యన్నం వెంకట నర్సిరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ స్వామి విద్యా సంస్థలు ఇఎం.స్వామి, అసిస్టెంట్ రిజిస్టర్, కోఆపరేటివ్ డిపార్ట్మెంట్ స్వర్ణ చిన్నరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుస్తక పఠనం, గ్రంథాలయాల ఆవశ్యకతను వెంకట నర్సిరెడ్డి వివరించారు. గాంధీ స్మారక సమితి అధ్యక్షులు, ఈదర గోపీచంద్, అధ్యక్షులు అభ్యుదయ, భారతి రత్నాకర్ రాము పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఈపూరు :** పుస్తక పఠనంతో విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుందని జెడ్‌పిటిసి తుర్లపాటి చౌడయ్య అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్లలో 56వ గ్రంథాలయ వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. ముందుగా దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈపూరు శాఖ గ్రంథాలయంలో వారోత్సవాలను సర్పంచ్ పల్లమీసాల చెంచయ్య ప్రారంభించారు. విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ నిర్వాహకులు ఎస్.నాగలక్ష్మి, జి.శ్రీనివాసరావు, ఈపూరు సొసైటీ పర్సన్ ఇన్చార్జి బొల్లా వెంకట రాధాకృష్ణ, పీడీ చిరంజీవిరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - చిలకలూరిపేట :** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఉత్సవాలను మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ప్రారంభించారు. కార్యక్రమానికి నిహారిక ఫౌండేషన్ చైర్మన్ విడదల సాంబశివరావు అధ్యక్షత వహించారు. అధికార భాష సంఘం సభ్యులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడారు. 'నేను చదివిన/నచ్చిన పుస్తకం' అంశంపై పుస్తక సమీక్ష పోటీ, ఫ్యాన్సీ డ్రస్ పోటీ నిర్వహించారు. డాక్టర్ పివి.సుబ్బారావు, టి.ప్రతాపరెడ్డి, డి.బుజ్జిబాబు, గ్రంథాలచాధికారి నాగుల్ మీరావలి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - అమరావతి :** శాఖ గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎంపిపి ఎం.హనుమంతరావు, లైబ్రరీయన్ వెంకాయమ్మ మాట్లాడారు.

**ప్రజాశక్తి - యడ్లపాడు :** స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద జాతీయ జెండాను సర్పంచ్ కె.హేమ ఎగురవేశాఉ. గంగయ్యచౌదరి, సామ్రాజ్యం, వై.సంజీవరావు, శివరామ కృష్ణ, ఎం.సాంబశివరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - పెదకూరపాడు :** స్థానిక లైబ్రరీలో ఉత్సవాలు నిర్వహించారు. సర్పంచ్ రాజు, గ్రంథాలయ అధికారి వాణి మాట్లాడారు. ఉపాధ్యాయులు నిర్మల, న్యెమతుల్లా పాల్గొన్నారు.

## ఉత్తమ ఉర్దూ టీచర్‌గా రిజ్వానా

**ప్రజాశక్తి - నకరికల్లు :** మండల కేంద్రమైన నకరికల్లు ప్రాథమిక మెయిన్ పాఠశాల ఉర్దూ టీచర్ మహమ్మద్ రిజ్వాన రాష్ట్రస్థాయి బెస్ట్ ఉర్దూ టీచర్‌గా అవార్డు అందుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం మహమ్మద్ రిజ్వానాను మండల విద్యాశాఖ అధికారి కేపి బాబురెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. ఎఇఒ-2 ప్రసాద్, హెచ్ఎం మేదరమెట్ల స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా నెహ్రూ జయంతి

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్**

భారతదేశ మొదటి ప్రధాని పండిట్ జవహలాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు జ్ఞాన్‌రాజ్‌పాల్ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుక్కా చంద్రపాల్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తిండి గింజలు కూడా దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితిలో దేశం ఉందని చెప్పారు. ఆ పరిస్థితుల నుండి దేశం బయటపడేలా నెహ్రూ కృషి చేశారన్నారు. దేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంచుకునేల చేయడంలో, విశిష్టమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయటంలో నెహ్రూ పాత్ర ఎనలేనిదని చెప్పారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని కొనియాదారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో పిసిసి కార్యదర్శి ఎం.వేదాద్రి, నాయకులు చాంద్‌బాష, కె.లక్ష్మయ్య, ఆర్‌కె.మూర్తి, జి.ఖన్నా, శంకర్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - చిలకలూరిపేట**

ప్రపంచంలోని అన్ని దేశాలతో భారతదేశం పోటీపడే స్థితికి పునాదులు వేసిన వ్యక్తి తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని యువజన కాంగ్రెస్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్, భారత జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షులు షేక్ బాషా అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ, నాయకులు అనిల్ కుమార్, శ్రీరాంరెడ్డి, స్వప్నకుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్**

ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన సంఘటనలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల కళ్ళం స్పిన్నింగ్ మిల్లు సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన వాసా శ్రీనివాస్ (19) అక్కడికక్కడే మృతి చెందాడు. మాచర్ల నుండి గుంటూరు వెళుతున్న ఆర్టీసీ హాయ్యర్ బస్సు ముందు వెళుతున్న బస్సును క్రాస్ చేసి క్రమంలో ఎదురుగా వస్తున్న ద్వీచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొంది.. ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న వాసా శ్రీనివాస్ మృతి చెందాడు. సత్తెనపల్లి నుండి రాజుపాలెం మండలం అంచుల వారిపాలెంలో జరిగే శుభకార్యానికి వెళుతూ మత్యువాత పడ్డాడు. మృతుడు దీపావళి రోజు పుట్టినరోజు జరుపుకున్నాడు. సత్తెనపల్లి పట్టణంలోని 12 వ వార్డులోని వీరాంజనేయ నగర్‌కు చెందిన వాసా వెంకటపతి ప్రభావతి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. వెంకటపతి భవన నిర్మాణ మేస్త్రి గా పనిచేస్తు జీవనం సాగిస్తూన్నాడు. చిన్న కుమారుడు శ్రీనివాస్ సత్తెనపల్లి ఎస్ బీ జీ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పెద్ద కుమారుడు గుంటూరు జెకేసీ కళాశాలలో ఎంసిఎ చదువుతున్నాడు. చిన్న కుమారుడు శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నారు. సంఘటనా స్థలాన్ని సత్తెనపల్లి రూరల్ పోలీసులు పరిశీలించిన మృత దేహాన్ని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 'తాగునీటి పైపుల' కేసులో ముగ్గురు అరెస్టు

**ప్రజాశక్తి - తుళ్లూరు** :రాజధాని ప్రాంతంలో మంచినీటి ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో వినియోగించే మంచినీటి పైపులను కట్టర్‌లతో కోసి వాహనాలలో తరలించిన కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక సిఐ ఎం ఆనందరావు తెలిపిన వివరాల ప్రకారం.. రాజధాని ప్రాంతములోని ఐనవోలు, దొండపాడు ప్రాంతాల్లో భారీ ఐరన్ వాటర్ పైపులను గ్యాస్ కట్టర్ సహాయంతో కట్ చేసి, వాటిని అక్రమంగా అమ్ముకుంటున్న ఉదంతం పై కేసు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. నిందితులు కొలనుకొండ గ్రామానికి చెందిన రామిశెట్టి కృష్ణారావు, చిలువూరు గ్రామానికి చెందిన షేక్ ఫిరోజ్‌ను మంగళవారం మండలం లోని విట్ యూనివర్సిటీ జంక్షన్, బి ఎస్ ఆర్ ఇన్ఫ్రా కంపెనీ లిమిటెడ్ దగ్గర, మరో నిందితుడు మంగళగిరికి చెందిన బారెడ్డి రామిరెడ్డిని తాడేపల్లి మండలం, పాతూరులోని ఆర్ కె ట్రేడర్స్ షాపు ముందు అరెస్ట్ చేశామని చెప్పారు. నిందితుల దగ్గర నుంచి పైపులను కత్తిరిం చేందుకు వినియోగించిన రెండు అక్సిజన్ సిలిండర్లను, ఒక ఎల్ పి జి సిలిండర్ , గ్యాస్ కట్టర్ తో పాటుగా కట్ చేసిన రెండు ఐరన్ షీట్‌లు, రూ 3,90,000/ ను రికవరీ చేశామన్నారు. కేసులో మరి కొంతమందిని అరెస్ట్ చేయవలసి ఉందని సిఐ తెలిపారు.

## TENALI MUNICIPALITY

**E-procurement Short Tender Notice**

EPTC NIT No. 16/2023-24/15th FC, GGMP & General funds Online tenders are hereby invited from the contractors/contracting agencies for no.of Works :18 for the amount of Rupees in Est Amount. Rs.**141.25** Lakhs. The tender document is available for download from Dt: 15.11.2023 (4.00pm) onwards and last date for bid submission is 21.11.2023 (04.30pm) through Further details can be seen at 'e' procurement market Place i.e., **"www.apeprocurement.qov.in".**

**Sd/- COMMISSIONER**
**TENALI MUNICIPALITY**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No.153/ 2019**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
Vs
Boghe Ramulamma & others ...Opponents
1.Boghe Ramulamma, W/o Nageswararao, Hindu, aged 55 years, R/o D.No.18-28, Tadikonda(V)&(MD), Guntur(DT)
2.Bohghe KIshore babu S/o Nageswararao, Hindu, aged 35 years, and employe W/as Assistant in State Bank Of India, Mupalla R/o D.No.18-28, Tadikonda(V)&(MD), Guntur(DT)
3.Palaparthi srinivasarao S/o Veera swamy, Hindu, aged 38 years, Business and employe W/as Junior Assistant National Handloom development cro. ltd.Ponduru R/o mallavaram (V) pedapalakaluru (Po), Guntur(DT)

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.5,596/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 206/ 2021**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Shaik Sirajun & others ... Opponents.
1.Shaik Sirajun, W/o Juber Ahamad, Muslim, aged 34 years, Business and R/o D.No.13-8-36, Islampet, Narasaraopet, Guntur(DT).
2.Shaik Juber Ahamad, S/o Hussain, aged 39 years, Business and R/o D.No.13-8-36, Islampet, Narasaraopet, Guntur(DT).
3.Kumbha Koteswara Rao, S/o Venkateswarlu, Hindu, aged 42 years, Employee, W/as Helper, Electrical department, Sc Railway, Narasaraopet and R/o H.No.11-294, 4 th lane, Telecom Nagar, Nagaralu, Gorantla, Guntur.

Where as the above named disputant has instituted a claim for recovery of Rs. 2,07,655/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 18 th Day of Nov, 2023 at O/o District Registrar, Narasarao pet 11.00 A.M. in the after noon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Court, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS,**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 33/2020**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
Vs
Malneedi Lakshmi & Others ..opponent
1. Malneedi Lakshmi W/o karnudu,aged 45years, Business R/o 5-242A, Mathukumalli(po), savlyapuram(HO), Kanmarlapudi, Savalyapuram, Guntur.
2. Malneedi karnudu S/o Venkateswarllu, aged 56years, Business R/o 5-242A, Mathukumalli(po), savlyapuram(HO), Kanmarlapudi, Savalyapuram, Guntur
4.Malneedi Venkayamma S/o Venkateswararao, aged 62years, Business R/o 5-242A, Mathukumalli(po), savlyapuram(HO),Kanmarlapudi, Savalyapuram, Guntur(dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.71,773/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov, 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 233/2022**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
Vs
Bachina Srinivasa Rao and others ...opponents
1.Bachina Srinivasa Rao, S/o Venkateswarllu, Hindhu, aged 54 years, Busness and R/o D.No.5-66/1, Dharanikota, Dharanikota, Guntur(DT).
2.Bellamkonda Suresh, S/o Satyanarayana, Hindhu, aged 60 years, Busness , R/o D.No.1-76, Vipparla, Krosuru, Guntur(DT).Pin-522410.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.29,57,903/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 117/2019**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Vinukonda Branch Rep by its Senior Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Satuluru Rathaiah & others ...Opponents.
3.Kadavakuduru Venkateswarlu S/o Durgarao, Hindu aged 31 years Businesman, R/o D.no29/2430, Seetaiah Nagar, Vinukonda, Guntur(dt)
4.Shaik Husain, S/o.Moulali Saheb, Muslim aged 38 years, Bussinessman And R/o D.no.23-832, Sanjay Gandhi, Vinukonda, Guntur(dt)

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 2,29,509/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 18 th Day of Nov, 2023 at O/o District Registrar, Narasarao pet 11.00 A.M. in the after noon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Court, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 21/2020**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Vinukonda Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Bolla Sujatha and others ...Opponents
1.Bolla Sujatha W/o Linga rao, Hindu, aged 22 years, Housewife and R/o D.No.8-03-228/1254, Rahawath Nagar, Yusufguda, Hydrabad.
2.Unnam Lingarao S/o Venkataswami, Hindu, aged 33 years, Businessman R/o D.no -1/172, Muparaju varipalem(po), Nuzendla(md), Guntur(dt),
3. Daeab anageswarao S/o Kondaiah, Hindu, aged 37years, Business R/o D.no 3-26, Sc colony, Rajampale,(po), Darsi(md), Prakasham(dt).
4.Obulapuuram Venkata Kotaiah S/o Koteswarao, Hindu aged 33 years Busines, and R/o D.no 1-0, Ramudipalem, Putchanuthala, Nuzendla(md), Guntur(dt).
5.Rajarapu Venkata Ramanjaneyulu S/o Sambasivarao Hindu aged 37 years Business,R/o D.no 13-12-18, Vaddavalli, Near N.T.R Statue, Sattenapalli(po,md), Guntur(dt).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs. 2,17,682/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 18 th Day of Nov, 2023 at O/o District Registrar, Narasarao pet 11.00 A.M. in the after noon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Court, this 26 th day of Oct 2023.

**DEPUTY REGISTRAR OF CHITS,**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No.235/2022**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
VERSUS
Potthuri Naga Phanindranath & others …Opponents.
1.Potthuri Naga Phanindranath S/o Bala srinivasa rao, Hindu, aged 30 years, Businessman and R/o D.no 20-2-40/1, Rangavaari street, Narasaraopet, Guntur(DT).
2.Darala Naga Raju S/o Darala Narayana, Hindu, aged 35 years, and Employee W/as BILL COLLECTOR, Pedaparimi Gram Panchayat,Tulluru (MD), Guntur (DT) R/o Sivalayam back side, Near Colleter office, NSP Colony, Narasaraopet ,Guntur (DT).
3.Gunda Naveen S/o Gunda Sadanandha, Hindu, aged 30 years, and bu W/as Businessman, R/o D.No.4-42-24, Asbestos colony, near kaman, Jagadgiri gutta, Kukatpally, Hyderabad.
4.SK Chinna Moulali S/o Baba Vali , musilm, aged 30 years, ` and Businessman, R/o D.No.flot no 21-5-43/5, 2 and line, Sai Nagar Colony, Narasaraopet (md), Guntur (DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.5,99,573/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov 2023 O/o District Registrar, Narasaraopet 11.00 AM to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Court, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 232/2022**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ... Disputant.
Vs
Shaik Salim & others ...opponents
01.Sk Salim S/o Mastan, Muslim, aged 40 years, Busness, Finanace and Auto mobile shop R/o D.No.21-3-59, 26 th Ward, opp polleramma temple, Sattenapalli (po&md) ,Guntur.
02.Sk Saidabi S/o Salim, Muslim, aged 35 years, R/o D.No.21-3-59, 26 th Ward, opp polleramma temple, Sattenapalli (po&md) ,Guntur.
03.Bolleddu Yesamma w/o Rajasekar, Hindhu aged 47 years, Employee, W/as Assistant Executive Engineer, NSJC Monitoring section, nekarikallu, Guntur (dt). R/o D.No.5-1-19, NSP colony, Sattenapalli, Guntur(DT).
04.Kandukuri Sudheer Kumar S/o Subramanyam, Hindhu aged 32 years, Busness,Retail and redimade shope in sattenapalli, R/o D.No.4-2-54, Palla Venkayamma street, Near lakshmi takies, Sattenapalli, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.24,66,233/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 216/2021**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
Vs
Chitturi Shobha Rani & others ..opponents
01.Chitturi Shobha Rani, W/o Srinivasa Rao, Hindu, aged 34 years, Tailoring and R/o D.No.2-82, Kanumarlapudi, Guntur(DT).
02.Pillelli Suresh Babu, S/o Anjaneyulu, Hindu, aged 34 years, Employee, W/as Helper, SC Railway, Vijayawada and R/o D.No.20-11-112, Harijanawada, Gollapudi, Krishna(DT).
03.Garlapati Prasad, S/o Israil, Christian, aged 36 years, Employee, W/as Helper, Sc Railway, Vijayawada.
04.Bhukya Naga Malleswara Rao, S/o Papa Rao, Hindu, aged 45 years, Employee, W/as Sr.Trackman, SC Railway, Eluru and R/o D.No.4-22-20/2, Veeramma Veedhi, Iambadipet, Vijayawada.
05.Chitturi Srinivasa Rao, S/o Madhusudhana Rao, Hindu, aged 38 years, Business and R/o D.No.2-82, Kanumarlapudi, Guntur(DT).

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.2,70,741/- against you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on the 18 th Day of Nov, 2023 at O/o District Registrar, Narasarao pet 11.00 A.M. in the after noon, to answer the claim; and you are directed to produce on that day all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Court, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 213 / 2021**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder .. Disputant.
Vs
Obuladinne V Kalyan and Others ...opponent
01.Obuladinne V Kalyan, S/o Sitha Ramaiah, Hindu, aged 32 years, Employee, W/as Points Man, SC Railway, Narasaraopet and R/o D.No.11-12-1, Ramireddy pet, Narasaraopet, Guntur(DT).
02.Kandavalli Babu, S/o Mastan Rao, Hindu, aged 54 years, Employee, W/as Commercial Clerk, Sc Railway, Vinukonda and R/o D.No.17-2-2/2, Kristian palem, Narasaraopet, Guntur(DT).
03. Adavikonda Punarva, S/o Onam, Hindu, aged 34 years, Employee, W/as Pointsman, SC Railway, Munumaka, Narasaraopet, Guntur(DT) and R/o D.No.8-283, Siva Parvathi Colony, Medikonduru, Perecharla, Guntur(DT).
04. Madanapalli Chitti Babu, S/o Samul Jaya Prasad, Hindu, aged 40 years, Employee, W/as Points Man, Sc Railway, Phirangipuram, Guntur(DT) and R/o D.No.3-10, 117, Old Pattabhipuram, first lane last, Near DRM Office gate, Guntur.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,98,484/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov, 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

# సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**ప్రజాశక్తి - మాచర్ల, పల్నాడు జిల్లా**

నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల పట్టణానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం వస్తున్న సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు రాష్ట్ర యువజన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చేశారు. వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన అనంతరం పట్టణంలోని గుంటూరు రహదారి చెన్నకేశవకాలనీ సమీపంలో బహిరంగ సభలో సిఎం మాట్లాడతారు. 12 ఎకరాల విస్తీర్ణంలో సభకు ఏర్పాట్లు చేశారు. నాగార్జున సాగర్ రహదారిలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో హెలీప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం 10.35కు హెలికాప్టర్ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాచర్లకు చేరుకుంటారని, అక్కడ నుండి రోడ్డు షోలో పాల్గొని 11 గంటలకు సభాస్థలికి చేరుకుంటారని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 12.25 గంటలకు సభ పూర్తవుతందని, అనంతరం హెలిపాడ్ స్థలానికి చేరుకుని 1.30 వరకు స్థానిక నేతలతో సిఎం సమావేశమవుతారని, అది ముగిశాక తిరుగు ప్రయాణమవుతారని అధికారులు తెలిపారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ వద్ద నుండి సభాస్థలి వరకు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతూ వందల ఫ్లెక్సీలు, స్వాగత తోరణాలను ఏర్పాటు చేశారు.

పట్టణంలో సిఎం పర్యటనకు పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. 2 వేల మంది సిబ్బంది మంగళవారం నాటికే మాచర్లకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం నాటికి సభాస్థలి, హెలిపాడ్ ప్రదేశాలను పూర్తిగా పోలీసుల తమ ఆధీనంలోకి తీసుకుని పర్యవేక్షిస్తున్నారు.


బందోబస్తు విధులకు హాజరైన పోలీసులు అధికారులు, సిబ్బంది

వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్, ముఖ్యమంత్రి ప్రయాణించే బస్సు నిలుపే ప్రాంతాలను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి శ్యామ్ ప్రసాద్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చిన వారిని ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం కలిసే ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యలపై వినతులిచ్చే వారి పట్ల తగిన జాగ్రత్తలు తీసుకున్నాకే సిఎం వద్దకు అనుమతించాలన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ బస్సును పరిశీలించి, సభాస్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు.


హెలీప్యాడ్ వద్ద పరిశీలనలో కలెక్టర్, ఎస్పీ

ఇదిలా ఉండగా బందోబస్తుపై పోలీస్ సిబ్బందితో ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సమీక్షించారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, 8 మంది డీఎస్పీలు, 37 మంది సిఐలు,150 మంది ఎస్సైలు, 220 మంది ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్ల 896 మంది కానిస్టేబుళ్ల, 88 మంది మహిళా కానిస్టేబుళ్ల, 436 మంది హోంగార్డులతో కలిపి మొత్తం 1837 మందితో పాటు 50 మంది ప్రత్యేక బలగాల సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీవీఐపిలు, వీఐపీలు సంచరించే హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రహదారి వెంట బందోబస్తు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రముఖులు, ప్రజల వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాల గురించి చెప్పాలన్నారు. సమస్య ఏదైనా వస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించాలన్నారు. అందరితో మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిఎం కాన్వాయ్ రాకపోకల రిహార్సిల్స్‌ను పరిశీలించారు.


సమావేశంలో మాట్లాడుతున్న బొర్రా వెంకట అప్పారావు

## టిడిపి, జనసేన శ్రేణులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ :** జనసేన, టిడిపి నాయకులు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. పట్టణంలోని రఘురాం నగర్‌లో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయంలో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ సమావేశం మంగళవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ టిడిపి-జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇరుపార్టీల శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజల్ని మోసగిస్తున్న జగన్**

వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేసిన వరికపూడిశెల ప్రాజెక్టుకు సిఎం జగన్ మరోసారి శంకుస్థాపన చేయడం ద్వారా ప్రజల్ని మోసగిస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. ఈ మేరకు తన కార్యాలయంలో బొర్రా అప్పారావుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. ఆరుతడులకు నీరిస్తామని చెప్పి రైతులను మోసం చేశారని, చిత్తశుద్ధి ఉంటే నాగార్జునసాగర్ కుడికాల్వ కింద ఆరుతడునీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు ఎన్.శౌరయ్య, వై.రామస్వామి పాల్గొన్నారు.

**వెంకట అప్పారావుకు సత్కారం**

జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులైన బొర్రా వెంకట అప్పారావుకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నకరికల్లు మండల అధ్యక్షులు తాడువాయి లక్ష్మీ, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు తదితరులు అప్పారావును సత్కరించారు.

## జెడ్‌పి భవనాన్ని వినియోగంలోకి తేవాలి

**ప్రజాశక్తి-సత్తెనపల్లి :** జెడ్‌పి భవనంలో కార్యకలాపాలు నిర్వహించాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పూజల వెంకట కోటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సత్తనపల్లి పట్టణ సర్వే నంబర్ 13లో జిల్లా పరిషత్‌కు చెందిన మూడెకరాల్లో ఒక ఎకరాన్ని ప్రభుత్వ అనుమతితో అయ్యప్ప స్వామి గుడికి ఇచ్చారని, మిగిలిన రెండెకరాల్లో గత ప్రభుత్వ హయాంలో జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ భవనాన్ని ప్రారంభించి జెడ్పి కార్యకలాపాలు నిర్వహించాలని, సత్తెనపల్లిలో ఉన్న జిల్లా పరిషత్ స్థలాన్ని అన్యాక్రాంతం జరగకుండా కాపాడాలని కోరారు. ఈ విషయంలో అవసరమైతే టిడిపి తరుపున కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. సమావేశంలో నాయకులు డి.బాపయ్య చౌదరి, ఎ.జయరామ్, బి.ఆదినారాయణ, డి.శ్రీనివాసరావు, బి.సంగీతరావు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు పొందిన వారికి యుటిఎఫ్ అభినందనలు

**ప్రజాశక్తి - దాచేపల్లి :** మండల కేంద్రమైన దాచేపల్లిలోని యుటిఎఫ్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వర రావు మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు హెల్త్ కార్డులు పొందిన సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు.. అప్పటినుండి 2013లో మోడల్ స్కూల్ ఏర్పాటు చేసినప్పటినుండి వారి సమస్యలు పరిష్కారానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటిఎఫ్ కృషి చేసిందని గుర్తు చేశారు. ఇతర సమస్యలపైనా ఉద్యమాలు కొనసాగుతాయని చెప్పారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పి.ఆనంద్ కుమార్, కోశాధికారివి వెంకట్రావు, నాయకులు జి.శాంతారావు, మస్తాన్ వలి, మోజేష్, వెంకటేశ్వర్లు, నాగుల్‌మీరా, కొండలరావు, సుధాకర్‌రెడ్డి, సాగర్‌బాబు, వేణుగోపాల్ పాల్గొన్నారు.


## పోరాట యోధుడు వాసుదేవ ఆచార్య

### సంతాప సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

**ప్రజాశక్తి-సత్తెనపల్లి**

నిరంతర పోరాట యోధుడు, సిపిఎం సీనియర్ పార్లమెంటేరియన్ వాసుదేవా ఆచార్య అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. స్థానిక పుతుంబాక భవన్‌లో వాసుదేవ ఆచార్య సంతాప సభ మంగళవారం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సభకు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా విజయకుమార్ మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ సిపిఎం ఉద్యమ నిర్మాతల్లో వాసుదేవ్ ఒకరిని, ఆయన సుదీర్ఘకాలం పార్లమెంటు సభ్యులుగాను, కేంద్ర కమిటీ సభ్యులుగాను, సిపిఎం కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా, సిఐటియు నేతగా వివిధ బాధ్యతలను నిర్వర్తించారని చెప్పారు. పశ్చిమ బెంగాల్లో సిపిఎం ఉద్యమం అనేక వడిదుడుకులను ఎదుర్కొంటున్న కాలంలో ఆయన పార్టీని ముందుకు నడిపించడంలో కీలకమైన పాత్రను పోషించారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చూపిన బాటలో అందరం పయనిద్దామని చెప్పారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు జి.ఉమశ్రీ, ఇ.అరుణ, ఎ.వీరబ్రహ్మం, ఎ.వెంకట్‌నారాయణ, ఎం.జగన్నాథరావు, ఇ.లింగయ్య, కె.జగన్, జె.రాజకుమార్, ఎం.నరసింహారావు, కవిత, శిరీష పాల్గొన్నారు.


వాసుదేవ ఆచార్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విజయ్‌కుమార్ తదితరులు



## కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన

**ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్**

ఓ దళిత న్యాయవాదిపై చెప్పులతో దాడి చేయటం అమానుషమని పలువురు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నంద్యాలలో న్యాయవాది మంద విజయ్ కుమార్ తన వృత్తిలో భాగంగా సమాచారం చట్టం ప్రకారం తనకు సమాచారం ఇవ్వాలని అడిగిన నేపథ్యంలో వైసిపి నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారని, పోలీసులు కూడా విచారణేమీ లేకుండానే న్యాయవాదిని నిర్బంధించారని చెప్పారు. ఈ ఘటనలన్నీ విచారకమని, దీనిపై తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు బి.ఆదినారాయణ, జె.విజయ్‌కుమార్, పి.వెంకటకోటయ్య, డి.శ్రీనివాస్, బి.సంగీతరావు, పి.రవి, ఆర్.శివనాగేశ్వరరావు, యు.మధు, బి.శ్రీనివాసరావు, నాగుల్ పాల్గొన్నారు.

## 26న యుటిఎఫ్ పల్నాడు జిల్లా మహాసభ

**ప్రజాశక్తి-పిడుగురాళ్ల**

గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఈనెల 26వ తేదీన నిర్వహించే యుటిఎఫ్ పల్నాడు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను పిడుగురాళ్లలోని యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, విద్యావేత్తలు, రాజకీయ ప్రముఖులు హాజరవుతారని, ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు, వాటి పరిణామాలపై మాట్లాడ్డంతోపాటు పలు సమస్యలకు పరిష్కారాలను సూచిస్తారని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి, ఉపాధ్యాయుల కర్తవ్యాలను నిర్దేశిస్తారని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు వేలాదిగా తరలిరావాలని కోరారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విజయసారధి తదితరులు

## చాగంటివారిపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్

**ప్రజాశక్తి-ముప్పాళ్ల**

మండలంలోని చాగంటివారిపాలెంలో మంగళవారం 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పి.సూరిబాబు పాల్గొని స్థానిక సచివాలయంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. ఎంజెఎం రామలింగారెడ్డి, ఎస్.గోపాలరావు, సర్పంచ్ పి.గాయత్రి లక్ష్మణ్, ఆర్.వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ ఎ.సాయిరెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ ఎస్.వెంకటప్పారెడ్డి, ఎం.కోటేశ్వరరావు, హుస్సేన్, బుజ్జి పాల్గొన్నారు.





# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు వేజండ్ల విద్యార్థులు ఎంపిక

**ప్రజాశక్తి - చేబ్రోలు**

జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 వాలీబాల్ పోటీలకు వేజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల విభాగంలో గుంటూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. జిల్లా జట్టు తరపున రాష్ట్ర స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టును జాతీయ స్థాయిలో ఎంపికయ్యేందుకు కృషి చేశారన్నారు. విద్యార్థినిలు చల్లగిరి గీతామాధురి, మట్టుపల్లి జయ సంజన, ఆంధ్ర ప్రదేశ్ జట్టు తరపున మంచి నైపుణ్యంతో ఆడటం వలన వీరిని జాతీయస్థాయిలో ఆడేందుకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపిక చేసిందన్నారు. డిసెంబరు నెల 22 నుండి 27వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరుగే జాతీయస్థాయి అండర్ 14 బాలికల విభాగం లో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తిరుమల శెట్టి వెంకటేశ్వరావు ను, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి విజయశ్రీ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

# కెఎల్‌యులో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి - తాడేపల్లిరూరల్**

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం లోని కెఎల్ డీమ్డ్ యూనిర్శిటీలో మంగళవారం జై శ్రీమన్నారాయణ వి ఆర్ యూత్ క్లబ్ మరియు కేఎల్ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పురుషుల విభాగం పోటీలను త్రిదండి అహోబల రామనుజయ స్వామి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు విదార్థులకు మానసికోల్లాసాన్ని కలిగించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవడం నేర్పుతాయని అన్నారు. కెఎల్ యు క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 14 విశ్వవిద్యాలయాలు, ఆయా ఇంజనీరింగ్ కళాశాలల నుండి మొత్తం 14 టీంలు పాల్గొన్నాయన్నారు. విజ్ఞాన్, ఎస్ఆర్.ఎం, విట్ యూనివర్శిటీలతో పాటు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల, మంగళగిరికి చెందిన బిటిజెఎం వంటి పలు కళాశాలలనుండి విద్యార్థులు పురుషుల విభాగం వాలీబాల్ రాష్ట్ర స్థాయి టోర్నమెంటులో పాల్గొన్నారని అన్నారు. మొదటి రోజు మంగళవారం అన్ని జట్లు రెండు రౌండులను పూర్తి చేసుకోగా సెమీ ఫైనల్ కు 4 జట్లు సిద్దమయ్యాయన్నారు. బుధరవారం సెమీ ఫైనల్, ఫైనల్ ను పూర్తి చేసుకోవడంతో విజేతను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.





# సికె హైస్కూల్‌కు గ్రీన్ బోర్డులు బహూకరణ

**ప్రజాశక్తి -మంగళగిరి**

మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సి కె హై స్కూల్, జూనియర్ కళాశాలకు రూ.లక్ష విలువ చేసే 8 గ్రీన్ బోర్డులను రోటరీ క్లబ్ వారు బహుకరించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పి డి జి ఏ రత్న ప్రభాకర్, రోటరీ క్లబ్ మంగళగిరి ప్రతినిధులు అందే రేవంత్, జి శ్రీనివాసరావు, ఇస్నూరి అనిల్ చక్రవర్తి, పి రాజశేఖర్, సి.కె హైస్కూల్ పాలకమండల్ సభ్యులు సిహెచ్ కనకయ్య, దామర్ల కుబేర స్వామి పాల్గొన్నారు.



# ఎస్‌ఎల్‌ఎం చైతన్య హైస్కూల్లో వేడుకలు

**ప్రజాశక్తి- మంగళగిరి**

మంగళగిరిలోగల ఎస్ఎల్ఎం చైతన్య స్కూల్, నవులూరు గ్రామంలో గల ఎన్ఈఎస్ హైస్కూల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ రకాల సాంస్కృతిక పోటీలు, ఆటల పోటీలు క్విజ్, వ్యాసరసన్న పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ ఎస్ బాలకృష్ణ పర్యవేక్షించారు.



# శ్రీ చైతన్యలో బాలల దినోత్సవం

**ప్రజాశక్తి - మంగళగిరి**

సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లోని సజనాత్మకతను వెలికి తీస్తాయని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ కే వాసు అన్నారు. షరాఫ్ బజార్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ కుక్క మళ్ళ వాసు ప్రారంభించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రిన్సిపల్ వాసు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇఎజి ఎమ్ మురళీకృష్ణ, ఆర్ ఐ రామారావు విద్యార్థులను అభినందించారు.



# చిర్రావూరు జడ్‌పి విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్**

మంగళగిరి తాడే పల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరు జడ్పీ హైస్కూల్లో పవర్ లిఫ్టింగ్, వెయి ట్ లిఫ్టింగ్, వివిధ క్రీడల్లో జిల్లా స్థాయి పోటీలలో పాలుపంచుకునే 12 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో మంగళవారం స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ ప్రతినిధులు విద్యార్థులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ తాడేపల్లి అధ్యక్షులు పరుచూరి కిరణ్ కుమార్,కార్యదర్శి చంద్ర ఓబులారెడ్డి,సభ్యులు కాట్రగడ్డ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పేద పిల్లలకు స్వీట్లు పంపిణీ

**ప్రజాశక్తి - మంగళగిరి :** బాలల దినోత్సవం సందర్భంగా విజయ హెల్త్ కేర్ ట్రస్ట్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాలుగో వార్డ్ లోని ఎస్టీ పేద బాలబాలికలకు స్వీట్లు, పిండి వంటలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ కేర్ ట్రస్ట్ ఫౌండర్ కే స్వాతి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, నాయకులు ఉడత శ్రీనివాసరావు, టి కిరణ్, ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇంటెల్ హైస్కూల్లో బాలల దినోత్సవం

**ప్రజాశక్తి- మేడికొండూరు**

మండలంలోని పేరేచర్ల ఇంటెల్ హైస్కూల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటెల్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ కోనూరి జయకుమార్ , ప్రిన్సిపల్ రాణి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రజారక్షణ భేరి సభకు తరలి రావాలి

**ప్రజాశక్తి-తెనాలి**

సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి సభకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబుప్రసాద్ పిలుపునిచ్చారు. బహరంగ సభకు హాజరయ్యే వారంతా సమయ పాలన పాటించాలని, ఉదయం 9 గంటలకు తడికల మిల్లు వద్ద నుంచి వాహనాలు బయలుదేరతాయని, సభకు వచ్చేవారు అక్కడికి సకాలంలో చేరుకోవాలని కోరారు.




మాట్లాడుతున్న మాలేపాటి హరిప్రసాద్

# వార్డులో కోట్లాది రూపాయల సంక్షేమ కార్యక్రమాలు

**ప్రజాశక్తి - తెనాలి**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు నేరుగా లబ్ధి పొందుతున్నారని మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్ ఒకటో సచివాలయం, ఆరో సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నేరుగా లబ్ధి పొందుతున్న 25 పథకాలు, నాలుగు నగదు రహిత పథకాలు, మరో నాలుగు ప్రాధాన్యత కలిగిన పథకాలలో లబ్ధి పొందుతున్న వారి వివరాలను సచివాలయాలలో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. అత్యంత పారదర్శకంగా ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తుందన్నారు. 5వ వార్డు ఆరో సచివాలయం పరిధిలో రూ.22.45 కోట్లు సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు చెప్పారు. కమిషనర్ ఎం జస్వంత్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం శేషగిరి రావు, డి శ్రీనివాసరావు, షేక్ సుభాని, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో మురళీకాంత్

# నెహ్రూ నికేతన్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-తెనాలి**

స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి పర్యవేక్షణలో విద్యార్థులు అధిక సంఖ్యలో ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. చాచా నెహ్రూ. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఝూన్సిలక్ష్మిభాయ్, రాణి రుద్రమదేవి, శుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, గాంధీ, డాక్టర్, పోలీసు వంటి వేషధారణల్లో అలరించారు. కొందరు చిన్నారులు ఉత్సాహంగా నృత్యం చేశారు. ఈ సందర్భంగా మురళీకాంత్ దాసరి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకుని, విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకుని చదువులో రాణించాలన్నారు.

# వివేకాలో బాలల దినోత్సవం

**ప్రజాశక్తి-తెనాలి**



చిల్డ్రన్స్‌డే వేడుకలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటే ఎంత ప్రయోజనమో, దుర్వినియోగం చేసుకుంటే అంతకు మించి నష్టపోతారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని శ్రీ వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణ రావు అధ్యక్షతన నిర్వహించిన చిల్డ్రన్స్‌డే వేడుకలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బుక్ ఎగ్జిబిషన్‌ను ఎమ్మెల్యే తిలకించారు. నాలుగు రోజులపాటు నిర్వహించే వివేక కల్చరల్ ఫెస్ట్‌కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్వెకాస్ టెక్నాలజీస్ సీనియర్ డైరెక్టర్ శివకుమార్ మకుటం పాల్గొని సాంకేతిక విప్లవంపై వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కె.రామరాజు, సీఈవో వెంకట్రామ్, ఏవో సత్యప్రసాద్ పాల్గొన్నారు.




# 17న గుంటూరులో ప్రజా ప్రదర్శన

**ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి**

గాజా పై ఇజ్రాయిల్ యుద్ధ వైఖరిని విడనాడాలని కోరుతూ ఈ నెల 17న గుంటూరులో ప్రజా ప్రదర్శన జరుగుతుందని గాజా పై ఇజ్రాయిల్ యుద్ధ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వైకే తెలిపారు. సోమవారం నగరంలోని కొత్తపేటలో సిపిఐ కార్యాలయం వివిధ రాజకీయ పార్టీలు, బహుజన, ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. వైకే మాట్లాడుతూ అక్టోబర్ 7న జరిగిన చర్యను సాకుగా చూపిస్తూ మొత్తంగా గాజా కబళించాలనే దురాకాంక్షతో ఇజ్రాయిల్ పెద్ద యుద్ధాన్ని చేస్తుందన్నారు. ఈ యుద్ధాన్ని తక్షణం నిలిపివేయాలని జరిగే ప్రజా ప్రదర్శనలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు షేక్ ఖాజావలి, ఆవాజ్ నాయకులు చిష్టి, రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.బ్రహ్మయ్య, పి కే ఎస్ నాయకులు ఎన్.పోతురాజు, జనతాదళ్ నాయకులు ఎన్.సాంబశివరావు, బీసీ సంఘాల నాయకులు పివి రమణయ్య, భీమ్ సెన సేవా దళ్ నాయకులు నల్లపు నీలాంబరం పాల్గొన్నారు

## చెక్‌పోస్ట్‌లో చైర్మన్ తనిఖీలు

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని చెక్‌పోస్టును క్రోసూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి మంగళవారం పరిశీలించారు. బిల్లులను, రికార్డులను తనిఖీ చేశారు. రోజువారీ, ఆదాయం నెలవారి ఆదాయం గురించి వివరాలడిగారు. మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది హబీబ్, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

# న్యుమోనియా నివారణకు కృషి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

న్యుమోనియా నివారణకు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారులు సమిష్టిగా కృషి చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్ అన్నారు. మంగళవారం ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో వాల్‌పోస్టర్‌ను వైద్యారోగ్య శాఖాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి మాట్లాడుతూ 2025 నాటికి 0-5 ఏళ్ల చంటి బిడ్డల్లో న్యూమోనియా వల్ల సంభవించే మరణాలను 3 శాతానికి తగ్గించే దిశగా పటిష్టచర్యలు చేపట్టినట్లు చెప్పారు. గృహసందర్శనల్లో ఆశాలు, ఎఎన్ఎంల ద్వారా న్యూమోనియా లక్షణాలున్న పిల్లలను గుర్తించి అత్యవసర మందులు, చికిత్స చేస్తామని చెప్పారు. అవసరమైన వారికి 3 డోసులు పిసివి వాక్సిన్ 6 వారాలు, 14 వారాలు, 9వ నెలకు బూస్టర్ డోస్ తప్పక ఇప్పించా లన్నారు. న్యూమోనియా లక్షణాలున్న వారిని అత్యవసర వైద్య సదుపాయాలు గల ఆసుపత్రులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. దీనిపై సిబ్బందికి ఇప్పటికే శిక్షణను పూర్తి చేసినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి తెలిపారు.

**టీబీ బాధితులకు కిట్లు పంపిణీ**

పవర్ గ్రిడ్ కంపెనీ సాయంతో నరసరావుపేటలో 1260 మందికి నిక్షయ మిత్ర ఫుట్ బాస్కెట్స్‌ను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి మంగళవారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.రవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1260 ఫుడ్ బాస్కెట్స్ ఆయా ప్రాంతాల్లో ఎంపిక చేసిన టిబి బాధితులకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లా టీబీ అధికారి మాట్లాడుతూ చల్లని వాతావరణంలో ఉండొద్దని, చల్లటి ద్రవ పానీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా దగ్గు జలుబు, కళ్లెలో రక్తం పడటం గమనిస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి టీబీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్, లెప్సరీ, టీబీ అధికారి డాక్టర్ మురళికృష్ణ, ప్రోగ్రాం ఆఫీసర్లు, డిస్టిక్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రాజారమేష్, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 239/2022**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
Vs
Yenuganti Sreenivas & Others ...opponent

1. Yenuganti Sreenivas, S/o venkateswarlu, Hindu, aged 21 years, Business and R/o 104-206/1, Shaleem nagar, Near prakash Nagar, Narasaraopet.
2.Yenuganti Venkateswarlu, S/o Malakondaiah , Hindu, aged 21 years, Business and R/o 104-206/1, Shaleem nagar,Near prakash Nagar, Narasaraopet.
3.Yenuganti Jyothi, W/o venkateswarlu, Hindu, aged 21 years, Business and R/o 104-206/1, Shaleem nagar, Near prakash Nagar, Narasaraopet.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,23,480/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 153 / 2019**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch Rep by its Legal Manager/G.P.A.Holder ... Disputant.
Vs
Kattupalli Nageswara Rao & others ...Opponents

1. Kattupalli Nageswara Rao, S/o Manikya Rao, Hindu, aged 44 years, Employee, W/as Postal department, EDMC, Vellampalli, Guntur(DT) and R/o Vellampalli(PO), Machavaram(MD), Guntur(DT).
2.Vemavarapu Rajaram, S/o Veeraiah, Hindu, aged 46 years, Business and R/o Rajupalem, Guntur(DT).
3.Banavath Balaji Naik, S/o B.Nageswara Rao, Hindu, aged 36 years, Employee, W/as Police Department, Police Constable, Guntur(DT) and R/o Bellamkonda (PO), Guntur(DT).
4.Samudrala Koteswara Rao, S/o Somudrala Yallamanda, Hindu, aged 45 years, Employee, W/as Police Constable, Bellamkonda, Guntur(DT) and R/o Bellamkonda, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 16,944/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

---

**మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో**
**ఓ.యస్. నెం. 419/2021**

బిట్వీన్ :
గుంటూరు విజయేశ్వరి .... వాది
వర్సెస్
పూనాటి వెంకటేశ్వర్లు (లేటు) మరియు ఇతరులు .... ప్రతివాదులు

**టు :**
**డి4)** మందలపు రాగసుధ, భర్త శ్రీకాంత్, తండ్రి : పి.వెంకటేశ్వర్లు, నివాసం: డోర్ నెం. 12-3-35/7, ప్రకాశ్‌నగర్, నరసరావుపేట.

పై నెంబరు దావాలో మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు పబ్లికేషన్ ద్వారా నోటీసు నిమిత్తమై ఉత్తర్వులు జారీ చేసినందున ది. 30-11-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు చట్ట ప్రకారం తీర్మానం చేయబడునని ఈ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 30-11-2023

**ఇట్లు**
**యం.హరీష్‌కుమార్,**
**వాది తరపు అడ్వకేట్,**
**నరసరావుపేట.**
**సెల్ : 9000927483.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 27 / 2020**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch Rep by its Legal Manager/G.P.A.Holder ... Disputant.
Vs
Unnam Linga Rao and others ...Opponents

1.Unnam Linga Rao, S/o Venkata Swamy, Hindu, aged 33 years, Business, and R/o D.No. 29-1585, MupparajuVari Palem, Nuzendla[MD], Guntur(DT).
2.Gottimukkala Venkateswarlu S/o Lakshmaiah , Hindu, aged 41 years,Business R/o D.no.29-2391, setaiah nagar ,vinukonda, Guntur(DT).
3.Obulapuram Venkata Kotaiah, S/o Koteswara Rao, Hindu, aged 43 years, Business R/o D.no.1-0, Rumudu palem, putchanuthala, nuzendla[md], Guntur(DT).
4.Rajarapu venkata ramanjaneyulu S/o Samba siva rao , Hindu, aged 37years, Business, R/o D.no.13-12-18, vaddavalli, near N.T.R statue, sattenapalli, Guntur (DT).
5.Bolla Sujatha,W/o U.Linarao, Hindu, aged 22 years, R/o D.No8-3-228/1254 Rahamat nagar, yusuf guda, Hyderabad.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,53,495/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov, 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

---

**మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ గారి కోర్టులో...**
**IP. 73/2023**

**పిటిషనర్:-** బేజగం ప్రసన్న వురఫ్ ప్రసన్నాంజనేయులు.

AND

**రెస్పాండెంట్స్:-**
1) సన్నాయుల రత్తయ్య, 2) వల్లెపు వెంకటేశ్వర్లు,
3) బైకా నాగిరెడ్డి, 4) తియ్యగూర అంజిరెడ్డి,
5) సన్నాయుల శ్రీహరి, 6) దేశబోయిన కుమారి.

పై నెంబర్ ఐపి ధావాలో పిటిషనరు ఇందలి రెస్పాండెంట్లకు ఇవ్వవలసిన బాకీ డబ్బులు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండి I.P దావా దాఖలు చేసినందున సదరు పిటిషనర్ ఇందలి రెస్పాండెంట్లకు గాక ఇంకా ఇతరులకు ఎవరికైనా డబ్బు బాకీ ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది.17-11-2023 న ఉదయం 10:30 ని.లకు వారు హాజరు కాబడి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

**త్రిపురం రామకృష్ణ,**
**పిటిషనర్ తరపు న్యాయవాది,**
**చిలకలూరిపేట.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 205 / 2021**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch Rep by its Legal Manager/G.P.A.Holder ... Disputant.
VERSUS
Bhashyam Sleeva Raju & others ...Opponents

1.Bhashyam Sleeva Raju, S/o Anthaiah, Christian, aged 42 years, Business and R/o D.No.4-168/1, Ravipadu, Main Road, Narasaraopet, Guntur.
2.Kotha Mukkanti Kameswara Rao, S/o Venkateswarlu, Hindu, aged 42 years, Employee, W/as Secondary Grade Teacher, M.P.P.School, Nakarikallu, Guntur(DT) and R/o D.No.4-25W, Near Ramalayam, Ravipadu, Narasaraopet, Guntur(DT).
3.Dronadula Srinivasa Rao, S/o Prema Rao, Hindu, aged 43 years, Employee, W/as Sr.Electrician, K.C.P.Limited, Macherla, Guntur(DT) and R/o D.No.17/a/2, Ravipadu(V), Narasaraopet, Guntur(DT).
4. Samepalli Nageswara Rao, S/o Showraiah, Hindu, aged 44 years, Employee, W/as Conductor, APSRTC, Narasaraopet, Guntur(DT) and R/o D.No.6-114, Ravipadu(V), Narasaraopet, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,72,328/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov, 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

---

**మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**
**ఐ.ఎ.347/2023, ఐ.ఎ.386/2020, ఓ.యస్.9/2020**

బిట్వీన్:
రాచపూడి కృపారావు రిప్రజెంటెడ్ బై స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ కం వైఫ్ బండారు అలియాస్ రాచపూడి సంతోష భారతి ...పిటీషనరు/వాది
మరియు
బీసాబత్తిని నరేంద్ర మరియు ఇతరుల ...రెస్పాండెంట్లు

టు
**7వ రెస్పాండెంటు:** చింతపల్లి కిరణ్ కుమార్ తండ్రి దేవదానం, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసము డోరు నెం.5-627/3, మహాకవి శ్రీ శ్రీ వీధి, నాగార్జున నగర్, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా మరియు సత్తెనపల్లి డి.యం.సి.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్/వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి దాఖలు చేసిన దావాలోని ఐ.ఏ.నెం.386/2020లో 4వ రెస్పాండెంట్ ప్రతివాది చింతపల్లి దానమ్మ మరణించినందున ఆమె వారసులైన రెస్పాండెంట్ 5 నుండి 7వ వారిపైన పిటీషన్ దాఖలు చేసి 7వ రెస్పాండెంట్ కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు ముట్టనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు ద్వారా నీకు తెలియజేయడమైనది. పై నెంబరు పిటీషన్ వాయిదా ది.18-12-2023న అయివున్నది. కావున పై తెలిపిన తేదీన నీవు పై కోర్టుకు వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు నీవు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్ష మందు పిటీషన్ తీర్మానం జరిగి నిన్ను పిటీషన్‌లో రెస్పాండెంట్/ప్రతివాదిగా చేర్చ బడుదువని తెలుసుకొనగలరు.

**కోర్టు వారి అనుమతితో**

వాయిదా తేది:18-12-2023

**సం/-కె.యస్.చంద్రమౌళేశ్వరరావు,**
**వి.ఎల్.కోటేశ్వరరావు,**
**వాదుల తరపు న్యాయవాదులు,**
**సత్తెనపల్లి.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 202/2021**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch Rep by its Legal Manager/G.P.A.Holder ...Disputant.
vs
Shaik Hameeda & others ... Opponents

1.Shaik Hameeda, W/o Subhani, Muslim, aged 29 years, House wife and R/o D.No.24-32-29, 21 lane, Nallacheruvu, Guntur.
2.Shaik Saida, S/o Hussen, Muslim, aged 42 years, Business and R/o D.No.14-110, Kandimalla vari street, Gurajala, Guntur(DT).
3. Shaik Samuvulla, S/o Karimulla, Muslim, aged 29 years, Business and R/o D.No.19-15-194, IPD Colony, 5 th lane, Sangadigunta, Guntur.
4.Shaik Kodamagundla Gulama, S/o Janapathi Saida, Muslim, aged 42 years, Business and R/o Pinnelli, Machavaram, Guntur(DT).
5.Karra Suresh Babu, S/o Mattaiah, Christian, aged 44 years, Employee, W/as Village Revenue officer, Piduguralla, Guntur(DT) and R/o D.No.9-35-25, Karravari street, 15 th isukapalli, Repalle, Guntur(DT).
6. Shaik Subhani, S/o Pedda Baji, Muslim, aged 30 years, Private employee and R/o D.No.24-32-29, 21 lane, Nallacheruvu, Guntur.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,80,016/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

---

**మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో**
**ఐ.ఎ.346/2023, ఓ.యస్.9/2020**

బిట్వీన్:
రాచపూడి కృపారావు రిప్రజెంటెడ్ బై స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ కం వైఫ్ బండారు అలియాస్ రాచపూడి సంతోష భారతి ...పిటీషనరు/వాది
మరియు
బీసాబత్తిని నరేంద్ర మరియు ఇతరుల ...రెస్పాండెంట్లు

టు
**7వ రెస్పాండెంటు:** చింతపల్లి రిబకా తండ్రి దేవదానం, హిందువు, వయస్సు 32 సం॥లు, నివాసము డోరు నెం.5-627/3, మహాకవి శ్రీ శ్రీ వీధి, నాగార్జున నగర్, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా మరియు సత్తెనపల్లి డి.యం.సి.
**8వ రెస్పాండెంటు:** చింతపల్లి కిరణ్ కుమార్ తండ్రి దేవదానం, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసము డోరు నెం.5-627/3, మహాకవి శ్రీ శ్రీ వీధి, నాగార్జున నగర్, సత్తెనపల్లి పట్టణం మరియు మండలం, పల్నాడు జిల్లా మరియు సత్తెనపల్లి డి.యం.సి.

పై నెంబరు పిటీషన్‌లో పిటీషన్ వాది దావా షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి దాఖలు చేసిన దావాలో 5వ ప్రతివాది చింతపల్లి దానమ్మ మరణించి నందున ఆమె వారసులైన రెస్పాండెంట్ 6 నుండి 8వ వారిపైన పిటీషన్ దాఖలు చేసి 7, 8 వ రెస్పాండెంట్స్ కు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు ముట్టనందున శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయడమైనది. పై నెంబరు పిటీషన్ వాయిదా ది.18-12-2023న అయివున్నది. కావున పై తెలిపిన తేదీన మీరు పై కోర్టుకు వాయిదా రోజున ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా లేక ప్లీడరు గారి ద్వారా పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు పిటీషన్ తీర్మానం జరిగి మిమ్ములను దావాలో ప్రతివాదులుగా చేర్చబడుదురని తెలుసుకొనగలరు.

**కోర్టు వారి అనుమతితో**

వాయిదా తేది:18-12-2023

**సం/-కె.యస్.చంద్రమౌళేశ్వరరావు,**
**వి.ఎల్.కోటేశ్వరరావు,**
**వాదుల తరపు న్యాయవాదులు,**
**సత్తెనపల్లి.**

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR ) AT NARASARAO PET**
**DISPUTE No. 127 / 2019**

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch Rep by its Legal Manager/G.P.A.Holder ... Disputant.
Vs
Jonnalagadda Kalyani & others ...Opponents

1.Jonnalagadda Kalyani, W/o Prakash Babu, Hindu, aged 36 years, Business and R/o D.No.23-9-26/B, Nirmal Nagar, Ward No.26, Sattenapalli, Guntur(DT).
2.Podila Gopala Krishna, S/o Peda Rama Kotaiah, Hindu, aged 46 years, Employee, W/as Record Asst, Z.P.H.School, Pedamakkena, Sattenapalli, Guntur(DT) and R/o D.no.11-3-19, RaguramNagar, sattenapalli, Guntur(DT)
3.Bezawada devadanam s/o Timothi , Hindu, aged 49 years, Employee, W/as Guntur Municipal Corporation, Guntur and R/o D.No.8-14-38, 1 st lane, New Guntur Guntur Railway station, Railpet, Guntur.
4. Kannapareddy Dasu, S/o Muniswamy, Hindu, aged 42 years, Employee, W/as Thoti, G.G.H, Guntur and R/o D.No.20-4-11, Near Sivalayam, Ponnur, Guntur(DT).
5.Shaik Mahibulla, S/o Ibrahim, Hindu, aged 38 years, Business and R/o D.No.22-3-27/A, Pedda Masid Veedi, Muslimpet, Sattenapalli, Guntur(DT).
6. Jonnalagadda Prakash Babu, S/o Yesu Daya, Christian, aged 35 years, Business and R/o D.No.23-9-26/B, Nirmal Nagar, Ward No.26, Sattenapalli, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.4,05,559/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 18 th Day of Nov , 2023 at 11.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence. Given under my hand and seal of the Registrar, this 26 th day of Oct 2023

**DEPUTY REGISTRAR OF CHITS**
**Narasaraopet.**

## గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ నూరుశాతం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**

**ప్రజాశక్తి-గుంటూరు**

జిల్లాలో నూరు శాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో(జిఇఆర్) వుండేలా 5 నుండి పది సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ పాఠశాలల్లో చేర్పించేలా జిల్లా విద్యాశాఖాధికారులు మండల విద్యా శాఖాధి.కారులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో కలెక్టర్ జీఈఆర్‌పై ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే జీఈఆర్ 95 శాతం పూర్తి అయినందున సాంకేతిక కారణాల వల్ల ఎడ్యుకేషన్ సర్వేలో వివరాలు నమోదుకాని వాటిపై మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఇఒ పి.శైలజ, ఇంటర్ ఆర్ఐఒ, సమగ్ర శిక్ష ఏపీసీ జి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

# 20 నుండి 'ఆడుదాం ఆంధ్రా'కు రిజిస్ట్రేషన్లు




**ప్రజాశక్తి-గుంటూరు**

గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు డిసెంబర్ 15 నుండి జనవరి 26 వరకు నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలక్టరేట్‌లో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అడిషనల్ ఎస్పీ సుప్రజా, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, నగర కమిషనర్ కీర్తి చేకూరి, గుంటూరు ఆర్డిఓ పి.శ్రీఖర్‌లతో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. జెసి రాజకుమారి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఐదు క్రీడాంశాలు ఉన్నాయన్నారు. 15 ఏళ్ల వయస్సు దాటిన ప్రతి ఒక్కరూ ఈవెంట్లలో పాల్గొనవచ్చని తెలిపారు. డిసెంబర్ 15-20వరకు గ్రామ స్థాయిలో, డిసెంబర్ 21- జనవరి 4 వరకు మండల స్థాయిలో, జనవరి 5-10 వరకూ నియోజక వర్గ స్థాయిలో, జనవరి 11 నుండి 21 వరకూ జిల్లా స్థాయిలో, జనవరి 22-25 వరకూ రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని, జనవరి 26న ముగింపు కార్యక్రమం జరుగుతుందన్నారు. 44 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోటీలకు ఆట స్థలాలు, టెంట్లు, భోజన వసతి, మెడికల్ ఎయిడ్ తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. వాలంటీర్ల ద్వారా ఈనెల 20వతేదీ నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. పోటీలలో విజేతలకు నగదు బహుమతి ఉంటుందన్నారు. సమావేశంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, స్టెప్ సిఈఓ యస్.పల్లవి , జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ వేంకటేశ్వరరావు, డిఈఓ శైలజ, పంచాయితీ రాజ్ శాఖ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విజయశ్రీ హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

**ప్రజాశక్తి-గుంటూరు :** గుంటూరు గోరంట్లలోని విజయశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో దీపావళి సందర్భంగా మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో గైనిక్, అబ్‌స్ట్రిక్స్, సాధారణ జబ్బులకు, ఎముకలు, కీళ్లకు, పిల్లలకు సంబంధించిన జబ్బులకు, అత్యవసర వైద్యంతోపాటు, ఫ్రీ హార్ట్ చెకప్, ఫ్రీ షుగర్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని ప్రజలు బాగా ఉపయోగించుకున్నారని డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు.

## హిందూ ఫార్మసీలో మధుమేహ దినం

**ప్రజాశక్తి-గుంటూరు** :స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాలలో మంగళవారం ప్రపంచ మధుమేహ దినం నిర్వహించారు. కార్యక్రమానికి తులసి హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ టి.ఉమాశంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని డయాబెటిస్ రకాలు, వాటి లక్షణాలు, వ్యాధి నిర్ధారణకు చేయవలసిన పరీక్షలు, చికిత్స విధానం, అందుబాటులో ఉన్న ఔషధాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం, జీవన శైలిలో మార్పులు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, డాక్టర్ సలహా మేరకు మందులు వాడితే మధుమేహాన్ని నియంత్రించవచ్చని అన్నారు. ఫార్మా.డి విద్యార్థులకు మధుమేహానికి సంబంధించిన రాత పరీక్షలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET**

**Dispute. No. 34/2019**

**Between:**
**KAPIL CHITS (KOSTA) PVT. LTD., Macherla Branch**
Represented by its, Legal Officer.
... Disputant
A N D
**Miriyala Naga Krishana Mohana Rao** & Other
... Opponents

To
1. Miriyala Naga Krishna Mohana Rao,S/o. Venkata Rao,Hindu, aged about: 34 years, Occ:Pro.Sai Krishna Khadi Bandar,R/o.H.No.11-1-214, Toorpu Bazar, Macherla Town,Guntur Dist.
2. Chinta Srinivasa Rao,S/o.Anjaneyulu ,Hindu, aged about 34 years, Occ: Sr.Asst.Distribution Depot,R/o. H.No.21-61/A,Near Police Station, Durgi Post & Mandal,Guntur Dist.
3. Bhimavarapu Srinivasa Rao,S/o. Appaiah,Hindu,aged about 34 years, Occ: Business, R/o.H.No.4-9, Paluvai(P), Rentchinthala(M),Guntur Dist.
4. Janaki Venkata Seshagiri Rao, S/o. China Satyanaraya,Hindu, aged about 43 years, Occ:School Asst,R/o. H.No.D-4,Bhagavan Home Appartments,Sriram Nagar,07th Line,Amaravathi Road,Gorantla inner Ring Road,Guntur Dist.
5. Vulli Prakasa Rao,S/o. Sowraiah, aged about 44years,Occ:Business,R/o. H.No.14-6-537,Society Colony, Macherla Town,Guntur Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 18-11-2023 Hence, you are hereby informed to appear before this court on 18-11-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**

**J.SRINIVAS REDDY,**
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT :: NARASARAOPET**

**Dispute. No. 33/2019**

**Between:**
**KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch**
Represented by its, Legal Officer.
.... Disputant
A N D
**Siddadapu Murahari Rao** & Other
...Opponents

To
1.Siddadapu Murahari Rao,S/o. Raghavaiah,Hindu, aged about: 41years, Occ: Conductor, R/o.H.No.4-237, Macherla Town,Guntur Dist.
2. Boina Somaiah,S/o.Lingaiah,Hindu, aged about 27 years,Occ:Conductor,R/o.H.No.3-184,Ramalayam Street,Paluvai Post,Rentachinthala Mondal,Guntur Dist.
3. Konda Akka Rao,S/o. Simhadri,Hindu, aged about 37 years, R/o.H.No.4-185, Tumrukota Post,Rentachinthala Mondal, Guntur Dist.
4. Peerla Srinivasa Rao, S/o.Lakshmi Narayana,Hindu, aged about 44years, R/o.H.No. 15-1-925/1,02nd Line, Nehru Nagar,Macherla Town,Guntur Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 18-11-2023 Hence, you are hereby informed to appear before this court on 18-11-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**

**J.SRINIVAS REDDY,**
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,

## పలకలూరు రోడ్డు పెండింగ్ పనులు పూర్తి చేయాలి : కమిషనర్

**ప్రజాశక్తి-గుంటూరు**

పెద్ద పలకలూరు రోడ్డు విస్తరణలో జిఎంసి చేపట్టాల్సిన పనులు ఏమైనా పెండింగ్ ఉంటే వాటిని వేగంగా పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ తొలుత పెద్దపలకలూరు రోడ్డు, అడవితక్కెళ్ళపాడులోని టిడ్కో గృహ సముదాయాలను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెద్ద పలకలూరు రోడ్డులో సుధీర్ఘకాలం నుండి ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు విస్తరణ పనులను జిఎంసి నుండి పూర్తి చేశామన్నారు. ఆర్అండ్‌బి వారు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నందున ఎక్కడైనా జిఎంసి నుండి పనులు చేయాల్సి ఉంటే వాటిని వెంటనే చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో ఆర్అండ్‌బి వారు సమన్వయం చేసుకుంటూ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే సదరు ప్రాంతంలో త్రాగునీటి సరఫరాపై స్థానికులు తెలియచేశారని, సమస్య పరిష్కారనికి చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. అనంతరం అడవితక్కెళ్ళపాడులోని టిడ్కో గహ సముదాయాలను పరిశీలించి, త్వరలో ప్రారంభం కానున్నందున సదరు సముదాయంలో జిఎంసి తీసుకోవాల్సిన పనులను ఎస్ఈని అడిగి తెలుసుకొని వాటిని రెండ్రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్ఈ భాస్కర్, టిడ్కో ఎస్ఈ చిన్న కోటేశ్వరరావు, ఈ.ఈ ప్రసాదరావు, జిఎంసి ఈ.ఈ. శ్రీనివాస్, ఏఈ రాము పాల్గొన్నారు.

## నిష్కళంక ప్రజా నాయకులు వాసుదేవ ఆచార్య



**ప్రజాశక్తి-తాడేపల్లి**

సుమారు అర్ధ శతాబ్దం పాటు భారత రాజకీయాల్లో పార్లమెంటేరియన్‌గా పని చేసి చివరి వరకు ప్రజల కోసం పరితపించిన గొప్ప మానవతావాది మార్క్సిస్టు మేధావి వాసుదేవ ఆచార్య ఆదర్శ ప్రజా నాయకునిగా వెలుగొందారని ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు ఘనంగా నివాళులర్పిచారు. మంగళవారం సుందరయ్యనగర్ లీలా సుందరయ్య కళావేదికపై వాసుదేవ ఆచార్యకు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ విలువలు, రాజకీయ నాయకులు ఎలా ఉండాలో ఆచార్య నుంచి నేర్చుకోవాలని చెప్పారు. నేడు గల్లీలో ఒక వార్డు మెంబర్ అయితేనే ఐదు సంవత్సరాల పాటు లక్షలు వెనకేసుకుంటున్న రాజకీయాలకు మార్క్సిస్టు రాజకీయాలకు, కమ్యూనిస్టు విలువలకు తేడా గమనించాలని కోరారు. 70 సంవత్సరాల పాటు కార్మికోద్యమానికి విలువైన సేవలు అందించారని కొనియాడారు. ఆయన మృతి ముఖ్యంగా సిపిఎంకు, కార్మిక వర్గానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.సూర్యారావు, పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కె.కరుణాకరరావు, పి.గిరిజ, ఉషారాణి, భుజంగరావు, బి.రామారావు, కె.ప్రభాకర రావు, ఎస్‌కె బాష, కె.విజయలక్ష్మి, ఎం.వెంకటేశ్వరరావు, కొండబాబు పాల్గొన్నారు.

**దావాసమను**
**మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్.నెం.33/2022**

బిట్వీన్:
గోగుల శ్రీను @ శ్రీనివాసరావు ...వాది
అండ్
గోగుల నాగేంద్రం వగైరా ...ప్రతివాద్లు
టు
**11వ ప్రతివాది:**
భట్టిప్రోలు రమణ, భర్త స్వామి, దాచేపల్లి గ్రామము అండ్ మండలం, పల్నాడు జిల్లా.

పై వాదికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై దావాలోని వాది దావా షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను భాగపంపిణీ కోరుచూ దావా దాఖలు చేసినందున మీ అప్పీరెన్స్ నిమిత్తం ది.18-12-2023న పై కోర్టువారి యెదుట వాయిదా ఉండియున్నది గాన వాయిదా రోజున ఉదయం 10-30 గం॥లకు పై కోర్టువారి యెదుట హాజరై అక్షేపణలు తెలుపుకొనేది. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుబడునని తెలియజేయడమైనది.

**//కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం//**

వాయిదా:18-12-2023

**చావా బాబురావు,**
**వాది తరపు న్యాయవాది,**
**సత్తెనపల్లి.**

## కుష్టు వ్యాధిపై అపోహలు వద్దు



ర్యాలీలో ఎంహెచ్ఓ తదితరులు

**ప్రజాశక్తి - తెనాలి**

కుష్టు వ్యాధిపై అపోహలు విడనాడాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె హెలెన్ నిర్మల అన్నారు. పురపాలక సంఘం పరిధిలో మంగళవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంహెచ్ఓ మాట్లాడుతూ స్పర్శ లేని రాగివర్ణం కలిగిన మచ్చలు ఉన్నట్లయితే వెంటనే పట్టణంలోని వైయస్సార్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారికి గాని, సిబ్బందికి గానీ తెలియజేసి తగిన చికిత్స పొందవచ్చునన్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటివరకు కుష్టు వ్యాధి గురించి సమాజంలో ఎన్నో అపోహలు ఉన్నాయని, అవన్నీ అవాస్తవాలన్నారు. ప్రస్తుతం కుష్టువ్యాధిని పూర్తిగా నయంచేయుటకు బహుళ ఔషధ చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ బాలచంద్రమౌళి, డి విజయకుమారి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, ప్రసాద్, డి శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకంలో స్వీపర్ ఉద్యోగం



**ప్రజాశక్తి - మంగళగిరి**

కారుణ్య నియామకం కింద నన్నే శ్రీనివాసరావు అనే యువకునికి స్వీపర్ ఉద్యోగ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ లు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అందజేశారు. నన్నెం చిన నాగయ్య కార్పోరేషన్ కార్యాలయంలో స్వీపర్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది జనవరి 2వ తేదీన మతి చెందారు. దీంతో ఆయన పెద్ద కుమారుడు శ్రీనివాస రావుకు స్వీపర్ పోస్టును కేటాయిస్తూ నియమించారు. కారుణ్య నియామకం ద్వారా తనకు ఉద్యోగం నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే ఆర్కే కు, కమిషనర్ నిర్మల్ కుమార్ కు శ్రీనివాసరావు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలిని పాల్గొన్నారు.

## మట్టిఖర్చులకు టిడిపి రూ.10 వేల సాయం



**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్**

ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు చావలి వెంకటేశ్వంరావు మంగళవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వరరావు భౌతికకాయానికి వడ్డేశ్వరం గ్రామ టిడిపి నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మట్టి ఖర్చులు నిమిత్తం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, వడ్డేశ్వరం అబ్రహం, గుంపెన నాగేశ్వరరావు, కత్తిక శ్రీరాములు, కొడవటి సురేష్, మునిపల్లి జోసెఫ్ పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి పట్టాభిని కలిసిని టిడిపి నాయకులు

**ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :** టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా ఎన్నికైన టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిని, గుండిమెడ గ్రామానికి చెందిన టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ మంగళవారం ఉదయం విజయవాడలోని, పట్టాభి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టాభి ని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చిగురుపాటి సుబ్బారావు, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, నల్లి బోయిన శ్రీనివాసరావు, కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, అను మోలు వెంకట్రావు, కాసరనేని అంకినీడు ఉన్నారు.



## జిఎంసి అడిషనల్ కమిషనర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుంటూరు


పుష్పగుచ్ఛం అందచేస్తున్న అబ్దుల్ రజాక్ తదితరులు

గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీ శివజ్యోతిని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, ఇతర నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, బూత్ లెవెల్ ఆఫీసర్ పనిచేస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలని, సెలవు రోజులు, పండుగ రోజుల్లో బిఎల్‌ఒలకు ఎటువంటి ఎలక్షన్ విధులు కేటాయించకుండా చూడాలని అడిషనల్ కమిషనర్‌ను కోరారు. అడిషనల్‌ను కలిసిన వారిలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పర్సా మధు, గుంటూరు జిల్లా అధ్యక్షులు మణికంఠ, జిల్లా ఉపాధ్యక్షులు పాదర్ల సతీష్, నాయకులు వెంకటేశ్వర్లు కొరేపు మహేష్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందచేస్తున్న డాక్టర్ ప్రమీల తదితరులు

## చిప్స్‌లో ఎఎన్‌యు మహిళా కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ అంతర కళాశాలల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకృష్ణ ప్రారంభించారు. యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు ఈ కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో నాగార్జునా యూనివర్సిటీ వ్యాయామ కళాశాల ప్రధమ, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ద్వితీయ, తెనాలి జెఎంజె కాలేజి తృతీయ బహుమతి సాధించాయి. వర్సిటీ ఫార్మసీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రమీలరాణి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. యూనివర్సిటీ పరిశీలకులుగా డాక్టర్ అరుణ సుజాత పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ సౌత్‌జోన్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక చేశారు. కార్యక్రమంలో చిప్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర, వివిధ కాలేజిల వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు.



## పెనుమాకలో ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, పెనుమాక వందమాతరం హైస్కూల్, వివిధ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, వి.పూర్ణచంద్రశేఖరరావు తదితరులు మాట్లాడుతూ బాలలను వారికి నచ్చిన విధంగా ఎదగనివ్వాలని కోరారు. పిల్లలకు పెద్దగా ఆస్తులు ఇవ్వక్కర్లేదని, వారిని నచ్చిన విధంగా ఇష్టపడి చదివే విధంగా ప్రోత్సహిస్తే వృద్ధిలోకి వస్తారని తెలిపారు. పిల్లలు జాతీయ స్థాయిలో రాణించే విధంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.ధామేశ్వరరెడ్డి, నాని, సుమంత్‌రెడ్డి, నాగేశ్వరరావు, సురేష్, పిచ్చిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మహబూబ్ సుబానీ, రమేష్, ఎన్.హరికృష్ణ, పిఇటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-గుంటూరు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

ఓటర్ల జాబితా ముసాయిదాపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి అందిన అభ్యంతరాల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి బిఎల్‌ఓలను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ఓటర్ల జాబితా ముసాయిదాపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదా జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసంబర్ 9లోపు అందించవచ్చన్నారు. జాబితాపై ప్రతివారం జరిగే రాజకీయ పార్టీల ప్రతిధుల సమావేశంలో అందే ఫిర్యాదులు, అభ్యంతరాలను క్రమ పద్ధతిలో రికార్డ్ చేసి, వాటి పరిష్కారానికి బిఎల్‌ఓలు చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో పశ్చిమ ఈఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీశివజ్యోతి, ఏఈఆర్వోలు సిహెచ్.శ్రీనివాస్, ప్రదీప్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పద్మ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

**చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మంగళవారం గుంటూరు నగరంలోని పలు పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. విద్యార్థులు పలు రకాల వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.**



### సుమేధ హైస్కూల్‌లో బాలోత్సవం

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏటి అగ్రహారంలోని ఎంఎన్‌ఆర్ కన్వెన్షన్‌లో సుమేధా హైస్కూల్ బాలోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి తొలుత పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముఖ్య అతిథిగా శ్రీమేధా కాలేజి డైరెక్టర్ అన్న నందకిషోర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వ్యాసరచన, ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ మల్లేశ్వరి, ప్రిన్సిపల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### జైన్ హైస్కూల్లో..



స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. అనంతరం వివిధ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు జైన్ హైస్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్ను బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కనకదుర్గ ఇంకా ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు



### గీతాంజలి హైస్కూల్లో..

స్థానిక ఏటి అగ్రహారం, రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్లో చిల్డ్రన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్కూల్ డైరెక్టర్ షేక్.హుస్సేన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ షేక్.శంషాద్‌భాను, ఉపాధ్యాయులు వల్లి, నాగరాజుకుమారి పాల్గొన్నారు.



### కెఎల్‌పి స్కూల్లో..

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్పైడర్‌మ్యాన్, హాలోవీన్, బార్బీ, సిండ్రిల్లా పలు వేషధారణలతో సందడి చేశారు. పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రధినీచౌదరి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




### కన్న విద్యా సంస్థల్లో..

స్థానిక కన్న విద్యా సంస్థల్లో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్న స్కూల్ డైరెక్టర్ కన్న మాస్టారు బాలలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.



### ఎసిఎంఇ స్కూల్లో

ఎసిఎంఇ స్కూల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థులు ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఫెన్సింగ్, రన్నింగ్, వివిధ విభాగాల్లో స్వర్ణ, వెండి, రజిత పతకాలు, స్కూల్ ఛాంపియన్‌షిప్, వ్యక్తిగత చాంపియన్‌షిప్ సాధించారు. స్కూల్ డైరెక్టర్లు సౌగంద్ కృష్ణ, దీప్తి నందమూరి విజేతలకు పతకాలు అందజేశారు.

### సెయింట్ ఆన్స్‌లో..



స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్, బాలికల జూనియర్ కాలేజిలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కులందై ట్రీజా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ యలమంద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల సహాయ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో గుంటూరులోని జనచైతన్య వేదిక హాల్లో ఓటర్ల సహాయ కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ అధికారి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రారంభించారు. సభ కు సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ జాయింట్ సెక్రెటరీ వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఓటర్ల అవగాహన కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004250264ను ఆవిష్కరించారు. వాట్సాప్ నెంబర్ 8790005577 ను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల అనుమానాలు నివృతి చేసుకోవడానికి, నూతనంగా ఓటర్లుగా నమోదు కావడానికి, అనర్హత ఓట్లను తొలగించుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ నెంబర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ డిసెంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్ల పరిశీలన కార్యక్రమం అధికారికంగా జరుగుతుందని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించి స్వచ్ఛమైన ఓట్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయవాడ నగర పూర్వ మేయర్ డాక్టర్ జంధ్యాల శంకర్,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రంగయ్య, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కే.సత్యనారాయణ,రామ సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న నిమ్మగడ్డ రమేష్‌కుమార్